విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

బుధవారం 26 నవంబరు, 2025 4 పేజీలు

క్లీన్ అండ్ గ్రీన్ పై శిక్షణ

విశాలాంధ్ర-ముత్తుకూరు : ప్రభుత్వ ఆదేశానుసారం క్లీన్ అండ్ గ్రీన్ పై మండలంలో మూడు రోజులపాటు వివిధ రంగాల వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో నాగమణి తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన పొదుపు సంఘాల సభ్యులకు క్లీన్ అండ్ గ్రీన్‌పై శిక్షణ కార్యక్రమం జరిగింది. అనంతరం ఈనెల 21వ తేదీన పిడతా పోలూరు పంచాయతీలో గ్రీన్ అంబాసిడర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే మూడవరోజు పొదుపు సంఘం వారికి ఇచ్చారు. గ్రామాల్లో పరిశుభ్రత పచ్చదనం ఏ విధంగా ఉండాలి అన్న విషయాలపైనే ఈ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగాను, పచ్చగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. అందువల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నదన్నారు ఈ సందర్భంగా ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగవరపు సుగుణ, కార్యాలయం సూపరిన్టెంట్ శివ భాస్కరరావు. ఏపిఎం పెంచల బాబు తదితరులు పాల్గొన్నారు.

హాస్పిటల్ భవనాన్ని ప్రారంభించిన మంత్రి

- సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు: రాష్ట్రంలో కోటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్1200కోట్ల నిధులతో453 హెల్త్ కిలిట్లు నిర్మించుకున్నామని రాష్ట్ర కుటుంబ సంక్షేమ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ చెప్పారు. సర్వేపల్లి నియోజకవర్గం మండల కేంద్రమైన మనుబోలు కోదండరాంపురం సంజీవి కాలనీ వద్ద నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర బిల్డింగ్ ప్రారంభించి అక్కడ జరిగిన సభలో మాట్లాడారు. 4503 హెల్త్ క్లినిక్లు పూర్తి చేశామని

2

రైతు బిడ్డలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి: ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . రైతన్నా.. మీ కోసం 2వ రోజు కార్యక్రమంలో భాగంగా ఆమె బుచ్చిరెడ్డిపాళెం మండలం దామరమడుగు గ్రామంలో వరి పొలాల మధ్య ఏర్పాటు చేసిన వేదికపై ఆధునిక వ్యవసాయ విధానాలు మరియు వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించారు. కోవూరు నియోజకవర్గాన్ని తానెంతో అభివృద్ధి చేశా చేయడానికి ఇంకేం లేదన్న మాజీ ఎమ్మెల్యే వాఖ్యలపై ఆమె స్పందిస్తూ 20 ఏళ్లుగా పూడికతీతకు నోచుకోని సాగునీటి కాలువల దుస్థితిని ఆమె ప్రస్తావించారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సాగునీటి కాలువలలో పూడికలు తీసాక ఆయకట్టు మొదటి ఎకరా నుంచి చివరి ఎకరా వరకు ఆటంకం లేకుండా సాగునీరు పారుతున్న వైనంపై ఆమె వివరించారు. మారుతున్న కాలంతో పాటు ప్రజల ఆహార అలవాట్లు మారాయని మార్కెట్‌లో డిమాండ్ వుండే పంటలనే రైతులు పండించాలని సూచించారు. పాడిరైతులకు అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఆక్వా జోన్ పరిధిలోని రైతులకు యూనిట్ 1 రూపాయ 50 పైసలకే విద్యుత్ సరఫరా తదితర విషయాలను ఆమె రైతులకు వివరించారు. రైతులకు సాగు సంబంధిత సూచనలు, సలహాలు అందివ్వడంలో స్థానిక వ్యవసాయ అధికారిణి చూపుతున్న చొరవను ఆమె ప్రశంసించారు. రైతుల సంక్షేమం

2లో

రైతుల అభ్యున్నతే లక్ష్యం....

కావలి కాలువకు నీటి విడుదల చేసిన ఎమ్మెల్యే కాకర్ల

విశాలాంధ్ర-జలదంకి: ఉదయగిరి నియోజకవర్గంలో ఎన్నడూ లేనంతగా రబీ పంటలకు నీటి సరఫరా సమృద్ధిగా అందించే దిశగా మరో కీలకమైన ముందడుగు పడింది. జలదంకి మండలం అన్నవరం గ్రామం సమీపంలోని చిన్నక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అవుట్ ఫ్లో నుండి దిగువ ప్రాంతాలైన బ్రాహ్మణక్రాక మేజర్, గౌరవరం మేజర్ కాల్వలు మరియు కావలి పెద్ద చెరువుకు రెండవ విడతగా నీటిని విడుదల చేసే కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, వారి సతీమణి కాకర్ల ప్రవీణ హాజరయ్యారు. వారు స్వయంగా గేట్లను ఎత్తి పంటభూముల కోసం నీటిని విడుదల చేయడం ద్వారా రైతులకు ఎంతో నమ్మకం, ఆనందాన్ని కలిగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ "రైతుల సమస్యలను అర్థం చేసుకొని, వారికి అండగా నిలబడటం మా కూటమి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. రైతుల కళ్లల్లో కనిపించిన ఆనందం మా ప్రయత్నాలకు నిదర్శనం. ఇది నిజమైన రైతు ప్రభుత్వం" అని తెలిపారు.అలాగే, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు రెండు విడతలలో 14,000 రూపాయలను అందజేసి రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సేవలను ఆయన ప్రశంసించారు.రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం చేపడుతున్న మరిన్ని సానుకూల చర్యలను ప్రస్తావిస్తూ,బిందు సేద్యానికి 90% వరకు సబ్సిడీ అందిస్తున్నామనీ, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసే ఎన్నో సంస్కరణలను అమలు చేస్తున్నామనీ ఎమ్మెల్యే తెలియజేశారు.రైతుల సంక్షేమం కోసం ప్రతి అడుగులోనూ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఉదయగిరి నియోజకవర్గంలో అభివృద్ధి మరియు వ్యవసాయ రంగ ప్రగతి కోసం నిరంతరం పనిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సోమశిల ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి మాట్లాడుతూ సోమశిల ప్రాజెక్టు చరిత్రలో 43 సంవత్సరాలుగా ఏ ఎమ్మెల్యే చేయని విధంగా కాకర్ల సురేష్ రెండవ పంటకు కావలి కాలువ కింద సాగునీరి ఇచ్చి రైతుల మనసులలో నిలిచారన్నారు. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మునగాల తిరుమలరెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వం రైతుల కోసం చేసింది ఏమీ లేదన్నారు. మండల పార్టీ ఉపాధ్యక్షులు వేల్పుల వేణుగోపాల్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చొరవ తో అన్నవరంలో ఎన్నో సంవత్సరాలుగా నెలకొన్న సమస్యలు పరిష్కారమయ్యాయని, ఇలాంటి ఎమ్మెల్యే ఉండడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. గట్టుపల్లి నాయకులు కొల్లా రాధాకృష్ణ నాయుడు మాట్లాడుతూ సోమశిల ఉత్తర కాలువ పూర్తి చేస్తే మండలంలోని పలు గ్రామాలకు సాగు తాగునీరు అందుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అన్నవరం గ్రామ నాయకులు పూనూరు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పశువులు, రైతులు పొలాలకు వెళ్లే బాట ఆక్రమణకు గురైందని,సర్వే చేసి తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఒంటేరు జయచంద్ర రెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, చోడవరం నాయకులు మదన్, తిమ్మసముద్రం నాయకులు కంచర్ల వినోద్, రామవరప్పాడు నాయకులు ఉన్నం రవి, వింత సుబ్బారెడ్డి, అన్నవరం నాయకులు మహేంద్ర రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షులు, సోమశిల డీఈలు శరత్ ,మధు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యంపై అపోహలు వద్దు

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఆయుర్వేద వైద్యంపై అపోహలు ప్రజలకు ఉండవద్దని దమ్మాయిపాలెం ప్రభుత్వఆయుర్వేద హాస్పిటల్ వైద్యులు చంద్రమౌళి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలంలోని బ్రహ్మదేవం గ్రామంలో ప్రభుత్వ ఆయుర్వేద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వైద్యాధికారుల సహకారంతో తాము ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. వైద్య శిబిరంలో గ్యాస్ ట్రబుల్, పక్షవాతం, కీళ్ల నొప్పులు, వాతం, షుగర్, డిపి వంటి వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరం నందు 106 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామన్నారు. ఆయుర్వేదం వైద్యం అనేది మంచిదన్నారు. అల్లోపతి ఆయుర్వేదం రెండింటిని కలిపి మందులు వాడవచ్చా అన్న అనుమానం ప్రజల్లో ఉందని రెండింటిని కూడా వాడవచ్చని అయితే వైద్యుల పర్యవేక్షణలో వాటిని తీసుకోవాల్సి ఉంటుందని అందువల్ల ఎలాంటి ఇబ్బంది లేదని ఆయన సూచించారు. ఆయుర్వేద వైద్యం భారతదేశంలో పురాతన అటువంటి వైద్యమని ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రావని ఆయన తెలిపారు. ఆయుర్వేద వైద్యం రోగం పునాదుల నుండి దానిని రాకుండా చేసే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరు ఆయుర్వేదం పట్ల అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శేషమ్మ, యోగ టీచర్లు రవీంద్ర శిరీష, స్థానిక యువకులు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

రైతన్న మీ కోసం కార్యక్రమం

విశాలాంధ్ర–కొండాపురం: మండలం ఆదిమూర్తిపురం గ్రామం లో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాలు మేరకు రైతన్నా మీకోసం కొండాపురం మండలం ఆదిమూర్తిపురం గ్రామం లో సచివాలయం సిబ్బందితో కలిసి టీడీపీ నాయకులు మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ జాగర్లమూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి రైతులకు అన్నదాత సుఖీభవ కరపత్రాలు పంపిణి చేయటం జరిగింది.. మండల ఆర్గనైజ్ సెక్రటరీ జాగర్లమూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమం కోసం పాటుబడుతున్నారని రైతును రాజును చేసేందుకు కార్యాచరణ అమలు చేశారని, అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా రెండు విడతల్లో ఒక్కొక్క రైతుకు 14వేలు వంతున రైతుల ఖాతాలో నగదు జమ చేయటం జరిగింది అన్నారు. రైతులు ఎక్కడ ఏ సమస్య లేకుండా సకాలంలో ఎరువులు, విత్తనాలు రైతులకు అందించి రైతు నాయకుడిగా మంచి పేరు తెచ్చుకొన్నారని కొనియాడారు. గడిచిన 17నెలల లోనే రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశారని మాట్లాడటం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది ప్రసన్న, వేణు, గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ మంచాల ఏడుకొండలు, కొల్లా రామకృష్ణ, పోలినేని మాల్యాద్రి,ఐతా నారాయణ,తలపనేని నరసపనాయుడు,పాటిబండ్ల వేణు,దాసరి మధుబాబు, మారనేని వెంకటేశ్వర్లు, .రాఘవులు, కొండలరావు, మహేంద్ర ఇంకా పార్టీ కార్యకర్తలు పాల్గొనటం జరిగింది..

విరువూరు లో విపిఆర్ నేత్ర వైద్యశిబిరం

విశాలాంధ్ర -వరికుంటపాడు: విపిఆర్ నేత్ర వైద్యశిబిరం లో భాగంగా విరువూరు గ్రామంలో జరిగింది. ఈ వైద్యశిబిరాన్ని కూటమి ప్రభుత్వం లోని నాయకులు అందరు కలిసి ఈ ప్రోగ్రాంను విజయవంతం చేసారు.అపరభగీరదుడు, దానకర్ణుడు అయిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు 3వ తారీకు నుండి నిరంతరాయంగా ఇప్పటి వరకు 21 గ్రామ పంచాయతీ లలో మొత్తం ఒపిలు 4139,అప్టీకల్స్ 2300 వరకు ఇవ్వటం జరిగింది.అయితే విరువూరు గ్రామంలో అత్యధికంగా 315 ఒపిలు, 210 వరకు అప్టీకల్స్ ఇవ్వటం జరిగింది.

సామాజిక ఆరోగ్య కేంద్రానికి ఫ్రిడ్జ్ వితరణ

విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరు మండలం మొగల్లూరు గ్రామ నివాసితు లైన కొమ్మూరు పెంచలయ్య శెట్టి, సతీమణి రత్నమ్మ యొక్క జ్ఞాపకార్థముగా పొదల కూరు సామాజిక ఆరోగ్య కేంద్రమునకు వారి చిన్న కుమారుడు కొమ్మూరు రవీంద్ర బాబు వారి సతీమణి మణి ఫ్రిడ్జ్‌ను బహుమతిగా అందజేశారు. ఇందులో వివిధ రకాల ఇంజక్షన్లు ,టీకాలు, అత్యవసర మందులు, భద్రపరుచుటకు చాలా ఉపయోగకరమైనదని తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రసాద్, డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పొగాకు నారు యాజమాన్యంపై శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో మంగళవారం పొగాకు నారుమడుల యాజమాన్యం, పొగాకు రైతులు నాట్లు సమ యంలో పాటించవలిసిన యాజ మాన్య పద్ధతులు గురించి నిర్వహించిన శిక్షణా కార్ర్యమం లో కందుకూరు రెండవ వేలం కేంద్రం నిర్వహణాధికారి చంద్ర శేఖర్ మాట్లాడుతూ పొగాకు నారు, పంటపై మాగుడు, నారుకుళ్లు తెగుళ్లు ఆశించకుండా కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును 20 గ్రాములు, ప్లాంటామైసిన్ మందును ఒక గ్రాము నీటిలో కలిపి పిచికారీ చేయాల న్నారు. అమిస్టర్ మందును పది మిలీ. పది లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాల న్నారు.సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ రాజా గోపాల్ మాట్లాడుతూ పొగాకు రైతులు అందరూ అంతర్జాతీయ పొగాకు మార్కెట్ ను దృష్టిలో పెట్టుకొని అందరూ మంచి యాజమాన్య పద్ధతులు పాటిస్తూ తక్కువ విస్తీర్ణం లో ఎక్కువ నాణ్యమైన పొగాకు పండించాలి అని సూచించారు. కార్యక్రమంలో ఐటీసీ మేనేజర్ గోలి వెంకటేష్, జీపీఐ మేనేజర్ ఉన్నాం శ్రీనివాస్ క్షేత్ర సాంకేతిక సహాయకులు, మరియు రైతులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంపై ఆకర్షితులై టిడిపిలో చేరికలు : ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-లింగసముద్రం: కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో లింగసముద్రం మండలం పెంట్రాల పంచాయతీ రాళ్లపాడు గ్రామానికి చెందిన 15 కుటుంబాల వారు బుధవారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకీ రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ కండువాలు ధరించారు. ముందుగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వయంగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి వర్గానికి న్యాయం, సమగ్ర అభివృద్ధి సాధ్యమయ్యేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనేనని, గత ప్రభుత్వంలో ప్రజలు అనుభవించిన అస్తవ్యస్త, విధ్వంస పరిపాలనకు పూర్తి విరుద్ధంగా ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు నమ్మకం, న్యాయం, సంక్షేమం అందిస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అర్హులైన ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రజల జీవితాల్లో నూతన ఆశలు నింపుతున్నారని, యువనేత మరియు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ భారీ పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్రంలో ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే వివరించారు. టిడిపిలో చేరిన కుటుంబాల సభ్యులు మాట్లాడుతూ, కందుకూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రామీణాభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంపై ఆయన చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ తమను ఆకట్టుకుందని తెలిపారు. పార్టీ బలోపేతానికి తాము కట్టుబడి పనిచేస్తామని వారు భరోసా ఇచ్చారు.

టిడిపిలో చేరిన కుటుంబాల వివరములు:

మన్నేపల్లి రమేష్, మన్నేపల్లి సురేష్, మేలింగి తిరుపాలు, తాళ్లూరి మాలకొండయ్య, మన్నేపల్లి నాగేశ్వరరావు, మన్నేపల్లి ప్రసంగి, ఇంద్రకంటి రమేష్, నూకతోటి అలరాజు, జవంగుల ఆంజనేయులు, మన్నేపల్లి ధనుష్, మన్నేపల్లి లక్ష్మీనరసయ్య తదితరులు. ఈ కార్యక్రమంలో లింగసముద్రం మండల తెలుగు రైతు అధ్యక్షులు మద్దెల రామారావు సహా పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

విశాలాంధ్ర- ముత్తుకూరు: ద్విచక్ర వాహన దారులు ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉందని కృష్ణపట్నం సీఐ రవి నాయక్, కృష్ణపట్నం పోర్ట్ ఎస్సై శ్రీనివాసులు రెడ్డి లు తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పీ ఉత్తర్వుల ప్రకారం, నెల్లూరు రూరల్ సబ్ డివిజన్ డిఎస్పి వారీ ఆదేశాల మేరకు కృష్ణపట్నం పోర్టు సిఐ , కృష్ణపట్నం పోర్టు ఎస్సై రోడ్డు ప్రమాదల నివారణ లో భాగంగా బ్రహ్మదేవం ఏపీ జెన్కో క్రాస్ రోడ్డు వద్ద హెల్మెట్ గురించి అవగాహన కార్యక్రమాన్ని బైకు నడిపేటువంటి రైడర్స్‌కు , వెనుక కూర్చున్న వారికి అవగాహన కల్పించడం జరిగింది . అదేవిధంగా హెల్మెట్ దరించని వారికి జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన విషయాలు గురుంచి సూచనలు ఇవ్వడం జరిగినది. హెల్మెట్ ధరించకపోతే వారికి వారి కుటుంబ సభ్యులకు జరిగే ఇబ్బందుల గురించి తెలియజేశారు.

ఇళ్ళు నిర్మాణాలకు దరఖాస్తులు చేసుకోండి

విశాలాంధ్ర-జలదంకి: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, మరియు జనసేన ఉదయగిరి నియోజకవర్గం కొట్టే వెంకటేశ్వర్లు నాయకత్వంలో పేదలకు గూడు కల్పించడమే లక్ష్యం. గృహ నిర్మాణాల కొరకు గ్రామంలో జనసేన నాయకులు మరియు కూటమి సభ్యులు భాగ్యస్వాములై ప్రతి పేదవానికి ఇల్లు నిర్మించుకునే విధంగా ప్రతి ఒక్కరూ గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు లబ్ధిదారులను గుర్తించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ వారిని సంప్రదించి ప్రతి లబ్ధిదారునికి ఇళ్లు మంజూరు చేసే భాగంలో, మంగళవారం జలదంకి పంచాయతీ ఆఫీస్ దగ్గర ఉన్న కాలనీ లో ఇళ్లు మరియు ఇంటి స్థలం లేని స్థానికులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్ సమక్షంలో ఆన్లైన్ లో దరఖాస్తు చేయించామని నిమ్మలపల్లి రామచైతన్య తెలిపారు.

రైతు బిడ్డలు...

(మొదటి పేజితరువాయి) కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకాన్ని 2 విడతలుగా అమలు రైతులకు అండగా నిలిచామన్నారు.గ్రామాల్లో ప్రతి ఒక్కరు చదువుకుంటున్న కారణంగా వ్యవసాయ రంగంలో కూలీల కొరత తప్పదని సాగుకు టెక్నాలజీ తోడైతే రైతులకు తిరుగుండదన్నారు. రైతు బిడ్డలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు.రాష్టం సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా పయనిస్తోందన్నారు.ఆర్థిక ఇబ్బందులను అధిగమించి సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వ చిత్తశుద్ధిని ఆమె ప్రజలకు వివరించారు. రానున్న రోజులలో వ్యవసాయ కేంద్రగా ప్రసిద్ధి చెందిన కోవూరు ఇకపై పారిశ్రామిక కేంద్రగా మారనుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చరల్ ఏడి సునీత,బుచ్చి బ్యాంకు సొసైటీ చైర్మన్ శివరామకృష్ణ రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీహరి, బుచ్చిరెడ్డిపాలెం గ్రామీణ మండల అధ్యక్షుడు బెజవాడ జగదీష్, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణ రెడ్డి, బత్తల హరికృష్ణ, మండల రైతు నాయకులు పెనక అమరనాథ్ రెడ్డి,కెవి శేషయ్య, వవ్వేరు బ్యాంక్ డైరెక్టర్ మాల్యాద్రి, కిసాన్ సంఘ నాయకులు పుండ్ల శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హాస్పిటల్ భవనాన్ని ప్రారంభించిన మంత్రి

(మొదటి పేజి తరువాయి) చెప్పారు. అనేక దశల్లో 2005 హెల్త్ క్లినిక్లు నిర్మాణం జరుగుతున్నాయని తెలిపారు. ఒక సర్వేపల్లి నియోజకవర్గంలో 35 హెల్త్ క్లినిక్లు ఒక వెయ్యి 375 కోట్లతో నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. స్టాఫ్ నర్స్ భద్రత కోసం ప్రత్యేకంగా 50 లక్షల నిధులతో క్వార్టర్స్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూ రులో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమో హన్ రెడ్డి కృషితో సిఎస్ఆర్ నిధులతో 20 కోట్లతో కొత్త హాస్పిటల్ నిర్మించడం చాలా సంతోషమని చెప్పారు. 30 పడకల ఆసుపత్రి అక్కడ పూర్తయితే అనేకమంది పేదలకు వైద్య సేవలు అందుతాయని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ విధులు 200450 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే 80% కేంద్ర ప్రభుత్వం 20% రాష్ట్ర వాటాతో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు భవనాలు నిర్మిస్తామని ఆరోగ్యశాఖ మంత్రి చెప్పారు. గుంటూరు జిల్లా బాపట్లలో పునాదులతో మెడికల్ కాలేజీ వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ వాళ్లు కూటం ప్రభుత్వం మీద విషం కప్పుతున్నారని ఆరోపించారు. కోటం ప్రభుత్వం మెడికల్ కాలేజీని ప్రైవేటీకరణ ఆధునికరించి పేదలకు అత్యధిక చికిత్స చేయడం మా ఉద్దేశమని దానిపైన కూడా విమర్శలు చేయడం బిడ్డలంగా ఉందని చెప్పారు. ముత్తుకూరులో అనేక పరిశ్రమలు ఉన్నాయని. తమ విజ్ఞప్తి మెరుపు అనేక కంపెనీలు ఆసుపత్రి నిర్మించేందుకు ముందుకు వస్తున్నారని 10 గ్రామాలను దత్తత తీసుకున్నారు అని చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజాత. ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి. జనసేన సర్వేపల్లి ఇంచార్జ్ బొల్లేపల్లి సురేష్ నాయుడు. టిడిపి నాయకులు బొమ్మి సురేంద్ర. కుంకాల నాగేంద్ర. సొసైటీ అధ్యక్షుడు పొన్నూరు రామకృష్ణయ్య. కనుపూరు కాల్వ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ వద్దినేని మస్తాన్ నాయుడు. మనుబోలు సొసైటీ అధ్యక్షులు పచ్చిపాల రామిరెడ్డి. రైతు కార్యదర్శి రాయపాటి కిరణ్ కుమార్. డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసులు. కాంట్రాక్టర్ రామచంద్రారెడ్డి ఇన్చార్జి. ఏ. ఇ. శ్రీనివాసులు. డాక్టర్ గే పూజిత. డాక్టర్ మోసినా సుల్తానా. సిహెచ్ఓ రాజయ్య. సూపర్వైజర్ వెంకటరమణయ్య. పీహెచ్ఓ జయలక్ష్మి. ఏఎన్ఎంలు మేరమ్మ రమణమ్మ. సిహెచ్ఓ నవీన కుమారి. ఎల్టి నజీమున్నీసా విజయ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు

సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: వలేటివారిపాలెం మండలంలోని కళవల్ల సచివాలయంను ఎంపీడీఓ వై. శంకరరావు మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు పట్టికను పలు రిజిస్టర్లను పరిశీలించారు. ఉదయం 10:40గంటలకు కళవల్ల సచివాలయం ను తనిఖీ చేశారు సచివాలయం సిబ్బంది అందరూ నిర్ణీత సమయంలో విధులకు హాజరైనారు. ఈ సందర్బంగా సచివాలయం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్బంగా ఎంపీడీఓ వై. శంకరరావు మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది ఉదయం 10:30గంటలలోపు విధులకు హాజరు కావాలని మరియు సాయంత్రం 5:00గంటల తర్వాత సచివాలయం ను వదలి వెళ్లాలని సిబ్బంది కి చూసించారు. సచివాలయం సిబ్బంది ప్రజల పట్ల బాధ్యతా యుతంగా వ్యవహరిం చాలని అన్నారు. పని వేళల్లో కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేసించిన మేన్ డేటరీ బయోమెట్రిక్, పెండింగ్ సిటిజన్ ఈ -కేవైసీ లు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఆలస్యం చేయరాదని అన్నారు. ఇందుకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వై. శంకరరావు, డిప్యూటీ ఎంపీడీఓ నారాయణ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన ఇల్లు మంజూరుకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-కొండాపురం: సత్య వోలు పంచాయతీ పరిధిలో ఉన్న ఇల్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ సారధ్యంలో నూతన ఇల్లు మంజూరుకు ప్రభుత్వం దరఖాస్తుకు అవకాశం కల్పించిందని నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గద్దె రామకృష్ణ మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రెండు లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేస్తుందని తెలిపారు. గ్రామంలోని ఇల్లు లేని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు సత్య వోలు సచివాలయంలో ఉద్యోగస్తులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ద్వారా దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కల్పించిందని లబ్ధిదారులు అధికారులను సంప్రదించి నవంబర్ 30 వ తారీకు లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇల్లు నిర్మించడమే లక్ష్యంగా మన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన సారథ్యంలో నూతన ఇల్లు మంజూరు వచ్చినటువంటి అవకాశాన్ని గ్రామం లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

వాహనదారులకు కౌన్సిలింగ్: సిఐ

విశాలాంధ్ర - పొదలకూరు: నెల్లూరు పొదలకూరు మార్గంలో కసుమూరు అడ్డ రోడ్డు వద్ద మంగళ వారం ఉదయం సిఐ శివరామకృష్ణ రెడ్డి పలు వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. హెల్మెట్ లేకుండా స్కూటర్లు నడిపే వారిని అధిక లోడుతో ఆటోలను నడిపే వారిని ఆపి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ లో భాగంగా ఈ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. వాహనదారులు రోడ్ సేఫ్టీ రూల్స్ పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరాలన్నారు.

ఆటల ద్వారా అభ్యసనం కిట్టును అందజేస్తున్న డైట్ పరిశీలకులు

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను డైట్ పరిశీలకులు సంగా మహేంద్ర మానిటరింగ్ చేసి పునాది అభ్యసనం, మరియు సంఖ్యామానం లను పరిశీలించారు ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఇచ్చిన ఆటల ద్వారా అభ్యసనం (ఎఫ్ఎల్ఎన్) కిట్టును పాఠశాలకు అందించి దీనిలో పోస్టర్స్, పప్పెట్స్,బొమ్మలు, స్టోరీ బుక్స్, గణిత జామితీయ ఆకారాలు, పదబం ధాలు ఉంటాయని వీటి ద్వారా ప్రాథమిక తరగతుల భాష, గణితం సులభ స్థాయిలో విద్యార్థులు అభ్యసనం పొందుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. సుజాత, రజిత, ఉపాధ్యాయులు ఎం హనుమంతరావు, వెంకట్రావు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ శివరామయ్య, మరియు బాల బాలికలు పాల్గొన్నారు.

సచివాలయాలలో అందుబాటులో ఉండని వైద్య సిబ్బంది

విశాలాంధ్ర -ఉలవపాడు : సచివాలయాల్లో అందుబాటులో ఉండి స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందించవలసిన ఆరోగ్య సిబ్బంది సచివాలయం మొహం కూడా చూడటం లేదని ప్రజలు వాపోతుంటే వీరికి జీతాలు చెల్లింపు చేస్తున్నది సచివాలయం తరఫున కనీసం సచివాలయంలో ఎలాంటి సమాధానం చెప్పకుండా సెలవులు సైతం సచివాలయంలో తెలుపకుండా వారిష్టారీతిన వారు వెళ్ళిపోతున్నారని అదేమైనా అడిగితే మేము వైద్యశాలలో చెప్పిన పని మాత్రమే చేయాలి కానీ సచివాలయం వాళ్లకు చెప్పవలసిన అవసరం లేదు సచివాలయం కి మాకు ఏమీ సంబంధం లేదు అనే తీరున వైద్య సిబ్బంది మారారని పలువురు పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు ఒకవైపు పంచాయతీకి చెందిన స్వర్ణ పంచాయతీ మరియు తదితరమైనటువంటి సర్వేలు జరుగుతున్నప్పటికీ వీఆర్వోలు కానీ సర్వేలు కానీ వైద్య సిబ్బంది కానీ తమకు సహకరించడం లేదని డిజిటల్ అసిస్టెంట్ సచివాలయంలోనే ఉండవలసి వస్తుందని వ్యవసాయ శాఖ వారు వారి ఫీల్డ్ మీదకి వెళ్లిపోవడం వల్లసచివాలయాలని ఖాళీగా ఉంటున్నాయి జిల్లా అధికారులు చెప్పేటువంటి సర్వేలు చేపించడం చాలా కష్టమవుతుందని పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుకోవడం కోసమేరుపు తమ మాట పట్టించుకోకపోయినా సచివాలయాల్లో సంతకాలు పెట్టకపోయినా వారి జీతాలు పెట్టవలసి వస్తుందని ఇంతటి దయనీయమైన స్థితి ఎప్పుడూ లేదని వారికి సరైన ప్రణాళిక లేకపోవడమే ఈ నిర్లక్ష్యానికి దోవ చేస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు ఇకనైనా అధికారులు జోక్యం చేసుకొని ఎవరు ఎక్కడ విధులు నిర్వహించాలి వారికి సచివాలయానికి ఉన్న సంబంధాలు తదితర విషయాలపై అవగాహన కల్పించి ప్రజా ప్రయోజకరమైనటువంటి పనులు చేపించాలని పలువురు చర్చించుకుంటున్నారు

మండలంలో పాఠశాల తనిఖీ

విశాలాంధ్ర - పొదలకూరు: పొదల కూరు పట్టణంలోని శివాలయం స్ట్రీట్ లోని ప్రాథమిక పాఠ శాలను మంగళవారం జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుధీర్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవాలని అప్పుడే, ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థి స్థాయిని గుర్తించి వారు ఏఏ విషయాల్లో వెనుకబడి ఉన్నారో తెలుసుకొని తగు విధంగా బోధించాలని అన్నారు. తల్లిదండ్రుల సమావేశాలు పి టి ఎం ఎస్ తరచుగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలను వివరించి విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్యను పెంచాలని అన్నారు. అలాగే ఎస్.ఏ-1 పరీక్షల మార్కులను ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు. విద్యార్థుల సామర్థ్యాలను, పాఠశాల రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా మండలంలోని ఎంపీపీఎస్ బి చెర్లోపల్లి పాఠశాలను సందర్శించి ఎఫ్ ఎల్ ఎన్ సర్వే ఎలా జరుగుతుందో తెలుసుకోవడం జరిగింది.

వెలుగు వారి ఆధ్వర్యంలో జెండర్ ప్రతిజ్ఞ

విశాలాంధ్ర- కొండాపురం: కొండాపురంలోని జడ్పీ హైస్కూల్ ఆవరణంలో మంగళవారం వెలుగు ఎపిఎం టీ. కాంతారావు ఆధ్వర్యంలో జెండర్ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబ్బాయిలు. అమ్మాయిలను ఇద్దరినీ పెంచడంలో సమానంగా చూస్తున్నాం . బాల్య వివాహాలను అరికట్టాం సమాజంలో స్త్రీలపై బాలికలపై జరిగే హింసను వ్యతిరేకిస్తాము ఉన్నత విద్యా ఉద్యోగాలలో సమాన అవకాశాలను పొందెల బాలికలను ప్రోత్సహిస్తామన్నారు. మహిళలు ఆర్థికంగా . స్వతంత్రలుగా కావడానికి వారి పేర్లు పై ఆస్తులను సంపాదించడానికి మద్దతిస్తాం, స్త్రీలు బాల బాలికల్లో ఉన్న రక్తహీనతను తగ్గించే విధంగా పనిచేస్తాం వ్యక్తిగత పరిశుభ్రత పాటించేయాల చూస్తామని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో మండల విస్తారణ అధికారి శ్రీనివాసులు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వి. రాధాకృష్ణ. ఉపాధ్యాయులు టిడిపి మండల అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సర్పంచ్ మాచర్ల ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బంది ,వెలుగు సిబ్బంది ఐసి డి సి సిబ్బంది ఉన్నారు

రైతులకు అండగా ఉంటాం

పొలినెని చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర-కొండాపురం: ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాలు మేరకు రైతన్నా మీకోసం మండల కేంద్రమైన కొండాపురంలో సచివాలయం సిబ్బందితో కలిసి టిడిపి మండల కన్వీనర్ పోలినేని చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి రైతులకు అన్నదాత సుఖీభవ కరపత్రాలు పంపిణి చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమం కోసం పాటుబడుతున్నారని రైతు ను రాజును చేసేందుకు కార్యాచరణ అమలు చేశారని, అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా రెండు విడతల్లో ఒక్కొక్క రైతుకు 14వేలు వంతున రైతు ల ఖాతా లో నగదు జమ చేయటం జరిగింది అన్నారు. అలాగే మన ప్రియతమ నాయకుడు కాకర్ల సురేష్ రైతు లు ఎక్కడ ఏ సమస్య లేకుండా రైతు లు సకాలంలో ఎరువులు, విత్తనాలు రైతులుకు అందించి రైతు నాయకుడిగా మంచి పేరు తెచ్చుకొన్నారని కొనియాడారు.. గడిచిన 17నెలల లోనే రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశారని మాట్లాడటం జరిగింది.. ఇంకా ఈ కార్యక్రమం లో సచివాలయం సిబ్బంది క్లస్టర్ ఇంచార్జ్ పోలి నేని రమేష్ వెల్లిగండ్లనీటి సంఘం చైర్మన్, తెలుగు మండల యువత అధ్యక్షుడు దాసరి అశోక్ సర్పంచ్ మాచర్ల నర్రానారాయణ పాటిబండ్ల వెంకట నరసింహ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

పుట్ట లోంచి శివలింగాన్ని తెచ్చి

పూజలు జరుపుతున్న బాలుడు

విశాలాంధ్ర - పొదలకూరు ఓ బాలుడు పుట్టలో ఉన్న శివలింగాన్ని తీసుకొచ్చి పూజలు చేస్తున్న ఉదంతం పొదలకూరు మండలం పులికల్లు గ్రామంలోని ఎస్టీ కాలనీలో నెలకొంది. ఈ కాలనీకి చెందిన నాగేంద్ర అనే 15 ఏళ్ల బాలుడికి గత రెండు నెలలుగా శివుడు కలలో కనిపించి తాను ఫలానా చోట పుట్టలో ఉన్నట్లు, తనను ఇక్కడ నుంచి తీసుకెళ్లి పూజలు చేయాలని కోరాడు. దీంతో ఆ బాలుడు ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు, చుట్టుపక్కల వాళ్ళకి చెబితే నమ్మలేదు. దీంతో రెండు వారాల క్రితం కొందరు గ్రామస్తులను తీసుకొని కాలనీకి మూడు కిలోమీటర్ల దూరంలో అటవీ ప్రాంతంలో ఉన్న పుట్ట వద్దకు వెళ్లాడు. అక్కడ పుట్ట వద్ద నాగుపాము కనిపించడంతో వారు వెనక్కి వచ్చారు. తిరిగి మళ్లీ సోమవారం పుట్ట వద్దకు వెళ్లి, పుట్టను తవ్వి, పుట్టలో ఉన్న రాతి శివలింగాన్ని కాలనీకి తీసుకొచ్చారు. తన ఇంటి దగ్గరలో ఉన్న ఖాళీ స్థలంలో ఇటుక రాళ్లు పేర్చి,చిన్న గుడి కట్టాడు. ఆ గుడిలో శివలింగాన్ని పెట్టి శివలింగానికి పూజలు జరుపుతున్నాడు.

రామిరెడ్డి త్వరగా కోలుకోవాలని పూజలు

విశాలాంధ్ర-బిట్రగుంట: కావలి నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గుండె సంబంధిత శాస్త్ర చికిత్స చేయించుకున్నందున ఆయన త్వరగా కోలుకొని ప్రజా సేవలో మమేకం కావాలని బోగోలు మండల వైకాపా కన్వీనర్ మద్ది బోయిన వీర రఘు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు బోగోలు లోని విగ్నేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పై కార్యక్రమంలో జడ్పిటిసి మద్ది బోయిన కీర్తన మండల ఉపాధ్యక్షురాలు మద్ది బోయిన పద్మ, మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు పర్రి సులోచనమ్మ, ఎంపీటీసీ సభ్యుడు ఏకే సుందరరాజు,మల్లిమోహన్ రావు, ఎస్ జి వి కండ్రిక సర్పంచ్ ఉప్పాల మాచర్ల, జక్కపల్లి గూడూరు సర్పంచ్ బండ్ల సురేష్ పలువురు సీనియర్ నాయకులు తుమ్మల రమణయ్య పర్రి అంకులయ్య తదితరులు పాల్గొన్నారు

పొదలకూరు బాయ్స్ హైస్కూల్ లో

28 నుంచి 30వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలు

ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర - పొదలకూరు: 69వ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 బాలురు బాలికల రగ్బీ ఛాంపియన్షిప్-2025 పోటీలు ఈ నెల 28వ తేదీ నుండి 30వ తేదీ వరకు స్థానిక బాలుర హైస్కూల్ లో అట్టహాసంగా జరుగతాయని టోర్నమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ, రాపూరు హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు పి. రమేష్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రారంభిస్తారని అన్నారు. అలాగే జిల్లా విద్యా శాఖధికారి బాలాజీ రావుతో పాటు పలువురు అధికారులు, రాజకీయ నాయకులు పాల్గొంటారని అన్నారు. కావున పట్టణ ప్రజలు తప్పక విచ్చేయవలసినదిగా కోరారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర,- దగదర్తి : మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన మిరియాల మురళి - మంజుల దంపతుల కుమారుడు మణి వివాహ రిసెప్షన్ కార్యక్రమం ధర్మవరంలో సోమవారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే ఇటీవల ప్రమాదవ శాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన దగదర్తి మండలం మనుబోలు పాడుకు చెందిన దవనం వెంకట సత్యనారాయణ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆ కుటుంబానికి పార్టీ తరపున అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, మండల అధ్యక్షులు అల్లం హనుమంతరావు, జలదంకి శ్రీహరి నాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బలమైన పార్టీగా బిజెపి

రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్

విశాలాంధ్ర-తోటపల్లి గూడూరు: తోటపల్లి గూడూరు మండలంలోని ఎలుకనుపల్లి టీఎంఎస్ సార్ కళ్యాణ మండపంలో మంగళ వారం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ బిజెపి మండల అధ్యక్షుల శిక్షణ తరగతుల సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో బిజెపి బలమైన పార్టీగా ఎదుగుతుం దన్నారు. కార్యకర్తలకు దశాదిశా సూచించారు. రాష్ట్రంలో బిజెపిని సమస్తాగతంగా బలోపేతం చేయనున్నట్లు తెలిపారు.ప్రపంచంలోకెల్లా అధిక సంఖ్యలో కార్యకర్తలు ఉన్న పార్టీ బిజెపి అన్నారు.కూటమి ధర్మం పాటిస్తూనే తమ ప్రణాళికలు రూపొందించా మన్నారు.అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా బిజెపి మండల అధ్యక్షుల శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ఎన్నికల్లో ప్రతిపక్షానికి 43% ఓట్లు లభించాయని, ఆ శూన్యతను భర్తీ చేసే క్రమంలో ఏపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ నేతృత్వంలో తమ పార్టీ ముందుకు పోతుందని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, రాష్ట్ర నేతలు జోనల్ ఇంచార్జ నాగభూతు రమేష్ నాయుడు,జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్,సీనియర్ నాయకులు దువ్వూరు రాధాకృష్ణారెడ్డి, భరత్,యశ్వంత్,మాల్యాద్రి,జిల్లాల మండల అధ్యక్షులు, స్థానిక నేతలు అభిమానులు పాల్గొన్నారు.

పురమిత్ర యాప్ డౌన్ లోడ్ చేసుకోండి

కావలి ప్రజలకు విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే దగుమాటి

విశాలాంధ్ర-కావలి: పట్టణ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా, రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన పురమిత్ర యాప్ ను ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకోవాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వార్డుల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా, వాటి గురించి పురమిత్ర యాప్ లో నమోదు చేయవచ్చని చెప్పారు. పారిశుధ్యం, రోడ్లు, విద్యుత్ సహా ప్రజలను ఇబ్బంది పెడుతున్న ప్రతి విషయాన్ని ఫోటోలు, వీడియోలతో పురమిత్ర యాప్ లో పోస్ట్ చేయవచ్చని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరిస్తారని ఎమ్మెల్యే తెలియజేశారు. సదరు సమస్య పరిష్కారం అయ్యిందా లేదా అన్న విషయాన్ని కూడా యాప్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. పురమిత్ర యాప్ ను వినియోగించడం ద్వారా కావలి పట్టణాన్ని స్వచ్ఛ మరియు పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

ప్రతి కార్యదర్శి బకాయిల వసూళ్లపై శ్రద్ధ వహించాలి:కలెక్టర్



విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నగరపాలక సంస్థ కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టీ.పి.ఆర్.ఓ. వాసు బాబు సంయుక్తంగా రెవెన్యూ సిబ్బందితో వారాంతపు సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో నగరపాలక సంస్థకు చెల్లించవలసిన రెవెన్యూ బకాయిల వసూళ్లపై దృష్టి సారిం చాలని రెవెన్యూ సిబ్బందినిఉద్దేశించిఆదేశించారు. ప్రతి కార్యదర్శి రోజువారి వసూళ్లలో జీరో కలెక్షన్ లేకుండా ఆర్.ఐ లు, ఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ విషయంలో ప్రత్యేకంగా ప్రిన్సిపల్ సెక్రటరీ, సి.డి.ఎమ్.ఏ లు ప్రతివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్నారని తెలియజేశారు.సచివాలయ పరిధిలోని కొత్తగా నిర్మించిన భవనములు,అదనపు అంతస్తులు నిర్మించిన భవనములను, ఖాళీ స్థలములను గుర్తించి పన్ను పరిధిలోకి తీసుకురావాల్సిందిగా ఆదేశించారు. నిర్దేశించిన వారాంతపు లక్ష్యాలను ప్రతి కార్య దర్శి రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తప్పకుండా అధిగమించాలని ఆదేశిం చారు. సచివాలయ పరిధిలో రెవిన్యూ వసూళ్ల కొరకు తిరుగు సమయంలో పుర మిత్ర యాప్ గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారి వారి చేత యాప్ ను డౌన్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం, నగరపాలక సంస్థ పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మీటింగ్లలో నిర్దేశించిన పలు అంశా లను ఎప్పటికప్పుడు సంబంధించిన సచివాలయ సిబ్బందితో పంచు కొని పురోగతి సాధించాలని ఈ సందర్భంగా ఆదేశించారు. అలాగే ప్రతి కార్యదర్శి విధులలో భాగంగా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తప్పకుండా బకాయిల వసూళు పై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈకార్యక్ర మంలో రెవె న్యూ ఆఫీసర్లు,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు,సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

వర్క్ షాప్

విశాలాంధ్ర-కందుకూరు: టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కందుకూరు నందు ఈరోజు కళాశాల విద్యాశాఖ, ఆంధ్ర ప్రదేశ్ వారి సహకారంతో, అమృత విశ్వ విద్యాపీఠం, కోయంబత్తూర్ వారి సౌజన్యంతో కళాశాల విద్యార్థులకు వర్చువల్ లాబరేటరీ ప్రయోగాల వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది.వర్చువల్ ల్యాబ్ అనేది కంప్యూటర్ ఆధారిత సిమ్యులేషన్. ఇది విద్యార్థులు భౌతిక పరికరాల అవసరం లేకుండా డిజిటల్ ఇంటర్‌ఫేస్ ద్వారా ఆన్‌లైన్‌లో ప్రయోగాలు చేసే విధానం. ఈ వర్చువల్ ప్లాట్‌ఫారమ్‌లు శాస్త్రీయ మరియు సాంకేతిక నైపుణ్యాలను నేర్చుకోవడానికి, సాధన చేయడానికి ఎలాంటి ఖర్చులేకుండా ప్రయోగాలను వర్చువల్ పద్ధతిలో చేసుకోవడానికి ఉపకరిస్తుంది. అమృత విశ్వ విద్యాపీఠంకు చెందిన ప్రొఫెసర్ పిఎఫ్ సనీష్ మరియు రీసెర్చ్ అసోసియేట్ ఎన్. నిజిన్ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన భౌతిక, రసాయన, జంతు మరియు వృక్ష శాస్త్ర విద్యార్థిని విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా ప్రాక్టికల్స్ ను ఈ వర్క్ షాప్ లో సులువైన పద్ధతిలో నేర్పించడం జరిగింది. అత్యంత ఖరీదైన స్పెక్ట్రో ఫోటో మీటర్ లాంటి పరికరాలను వర్చువల్ గా చూపిస్తూ, వాటితో ప్రయోగాలను చేయించడం ఈ యొక్క వర్క్ షాప్ ప్రత్యేకత. జంతు శాస్త్రంలో ఎలుక, కప్ప డిసెక్షన్, బ్లడ్ గ్రూపింగ్, రసాయన శాస్త్రంలో ఎలక్ట్రో కెమిస్ట్రీ ప్రయోగాలు తదితర అంశాలను విద్యార్థులకు సులువుగా కళ్ళకు కట్టినట్లుగా అర్థమయ్యే విధంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంచి అవకాశాన్ని తమ కళాశాలకి అందించిన కళాశాల విద్యాశాఖకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థులకు సులువుగా ప్రయోగాలు చూపించిన అమృత విశ్వవిద్యాలయ ప్రొఫెసర్స్ కు కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అమృత వర్చువల్ ల్యాబ్స్ కో-ఆర్డినేటర్ వివి. కృష్ణ శర్మ, భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎన్వి. శ్రీహరి, రసాయన శాస్త్ర అధ్యాపకులు బి. కమల బాబు, డాక్టర్ కె వి పద్మావతి, డాక్టర్ కే.జయ ప్రశాంతి, వృక్ష శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎన్ తిరుపతి స్వామి, బాలు నాయక్, జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఐ. అనూష, ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 262 మంది ఎంపిక

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణంలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 262 మంది నిరుద్యోగులు వివిధ ఉద్యోగాలకు ఎంపికైనారు. ఈ జాబ్ మేళాలో 16 కంపెనీలు పాల్గొనగా వారిలో మంచి ప్రతిభ కనబరిచిన 262 మందిని వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఎంపిక కాబడిన నిరుద్యోగులకు ఆయా కంపెనీల ప్రతినిధులు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి షేక్ అబ్దుల్ ఖయ్యూం, కళాశాల ప్రిన్సిపాల్ తల్లాపనేని ఉమ, కళాశాల సిబ్బంది, నెల్లూరు జిల్లా నైపుణ్యాభివృద్ధి సిబ్బంది, సిడాప్ సిబ్బంది పాల్గొన్నారు.

జలదంకి ఉన్నత పాఠశాలలో బేటి బచావో బేటి పడావో

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి లోని ఉన్నత పాఠశాలలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వ ర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎనిమిది, తొమ్మిదవ తరగతుల విద్యార్థులకు బాల్య వివాహాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జలదంకి సెక్టార్ సూపర్వైజర్ సుహాసిని విద్యార్థులకు ఆరోగ్యం ఆహారం తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు సరితా, పద్మా, ప్రమీల,విజయ,సౌజన్య, సుగుణ హాజరయ్యారు.

రైతన్న కోసం ఇంటింట ప్రచార కార్యక్రమం

విశాలాంధ్ర-ఆత్మకూరు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల,మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో 8,9 వార్డుల నందు రైతున్న కోసం ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాగంగా ప్రతి రైతును అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా మరియు రాష్ట్రంలోని ప్రతిగడప గడప కు చేరుకోని రైతులకు కూటమి ప్రభుత్వం లో అందించిన సంక్షేమం మరియు అన్నదాత సుఖీభవ రెండో విడత ప్రయోజనాల గురించి రైతుల వద్ద తెలుసుకోని అంతేకాక నీటిపారుదల విషయాల గురుంచి మరియు ఎరువుల వాడకం,వ్యవసాయ పరికరాల ఉపయోగం, రైతుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు,సొసైటీ చైర్మన్ పరిటాల సత్యం, టిడిపి క్లస్టర్ ఇంచార్జ పొట్టిపోగు సాగర్,కౌన్సిలర్లు సురా భాస్కర్ రెడ్డి, పొడమేకల పెంచలయ్య, మహబూబ్ బాషా, టిడిపి తెలుగుయువత టౌన్ అధ్యక్షుడు తోట సందీప్,టిడిపి సీనియర్ నాయకులు మధు, హరి,ఇనాయతుల్లా మరియు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.